ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి

- ప్రజల్లోకి విస్తృతంగా ప్రభుత్వ పథకాలు
- ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం : జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ రూ.4 లక్షల నుంచి 10 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలోని ఆరె పంచాయతీ ఆరె, కుణ్ణం కత్తూరు, మోరిసెకండ్రిగ, జ్ఞానమ్మకండ్రిగ గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద మా భవిష్యత్తు నువ్వే జగనన్న స్టిక్కర్లను అంటించారు. 481 కుటుంబాలు 11.67 కోట్ల వరకు లబ్ధి పొందాయంటూ బుక్‌లెట్ల ద్వారా లబ్ధిదారులకు వివరించారు. కుణ్ణం కత్తూరు, ఆరెలో ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించారు. తృణతాగిన ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

మోరిసెకండ్రిగలో డ్రైనేజీ, పాఠశాల ప్రహరీ నిర్మాణ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అలాగే జ్ఞానమ్మకండ్రిగ తదితర గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, కరెంట్ తదితర సమస్యలపై వినతులు అందడంతో ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా అధికారులను ఫోన్‌లో కోరారు.

బాలింతలకు ఎమ్మెల్యే ఆశీస్సులు

మోరిసెకండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణులకు సంపూర్ణ పోషకాహార కిట్లను పంపిణీ చేసి వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ, ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తేరణి ధనుంజయ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవీరెడ్డి, సచివాలయ కన్వీనర్లు మూర్తి మోహన్, కన్నిరాజు, నందకుమార్, వైస్ ఎంపీపీ డేరాల శ్రీనివాసు లు ,నాయకులు లాల్‌బాబు యాదవ్, ఎంపీటీసీలు మూర్తి సుబ్బన్న, తహసీల్దార్ ద్వారకనాథ్ రెడ్డి, ఎంపీడీఓ రామచంద్ర, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులు పొందిన లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

● కేవీబీపురంలో పార్టీ సీనియర్ నేత మృతికి ఎమ్మెల్యే నివాళి

పిచ్చాటూరు: మండలంలోని వేలూరులో గత వారం మృతి చెందిన గృహ సారథి చంద్రశేఖర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం మధ్యాహ్నం పరామర్శించారు. మృతుని తల్లిదండ్రులు, భార్య అరుణ, కుమార్తె హేమశ్రీ(5)ని పరామర్శించారు. తక్షణ సాయంగా వైఎస్సార్ బీమా రూ.10వేలు ఇవ్వలేదని తెలుసుకున్న ఆయన వలంటీర్, వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. కనీసం మరణాన్ని రిజిస్టర్ చేయక పోవడం, పాంతనదేని సమాధానం చెప్పడంతో వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎంపీడీఓకు చెప్పడంతో హుటాహుటిన వేలూరు చేరుకున్న ఆయన వెల్ఫేర్ అసిస్టెంట్‌తో అప్పటికప్పుడు రిజిస్టర్ చేయించి, ఏటీఎంలో డబ్బులు డ్రా చేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. అనంతరం కేవీబీపురం మండలంలో సోమవారం వేకువజామున మరణించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టి.సుందరం భౌతిక కాయానికి ఎమ్మెల్యే పూల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



గృహ సారథి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

రేషన్ బియ్యం కోసం రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు, మహిళలు

- అధికారుల నిర్లక్ష్యంతో గ్రామస్తులకు అందని బియ్యం
- కృష్ణంపల్లె వాసుల ఆందోళన

ఏర్పేడు: అధికారుల నిర్లక్ష్యంతో 3 నెలలుగా రేషన్ బియ్యం అందకపోవడంతో గ్రామస్తులు, మహిళలు రాస్తారోకో చేసిన ఘటన సోమవారం మండలంలోని కృష్ణంపల్లె వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం..మండలంలోని పాగాలి పంచాయతీ కృష్ణంపల్లె, ఎస్టీ కాలనీలు ఉన్నాయి. వీటిలో 170 రేషన్ కార్డులు ఉన్నాయి. గతంలో ప్రతి నెల క్రమం తప్పకుండా రేషన్ బియ్యం అందేది. అయితే మూడు నెలలుగా రేషన్ బియ్యం అందకపోవడంతో పలుసార్లు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి అధికారులకు సమస్యను నివేదించినా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఏర్పేడు–వెంకటగిరి ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఆందోళనకు దిగారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో సైతం గత జనవరిలో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. నెట్ వర్క్ సమస్యతో పంగూరు, రాజులపాలెం, జంగాలపల్లె, మర్రిపేట గ్రామాల్లో తరచూ రేషన్ బియ్యం పంపిణీ ఆగిపోతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న తహసీల్దారు ఉదయ్ సంతోష్ సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. అప్పటికప్పుడే వాహనం ద్వారా రేషన్ బియ్యాన్ని తెప్పించి గ్రామస్తులకు పంపిణీ చేశారు. దీనిపై తహసీల్దారు వివరణ కోరగా.. నెలనెలా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

వ్యవసాయ పద్ధతులపై అవగాహన

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని చిట్టత్తూరు రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు మెరుగైన వ్యవసాయ పద్ధతులపై తిరుపతి జిల్లా వనరుల కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అందజేస్తున్న ఎరువులు, పురుగు మందులు, విత్తన నమూనా సేకరణ, పంటల సాగులో మెరుగైన పద్ధతులపై శ్రీకాళహస్తి వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం అవగాహన కల్పించారు. అనంతరం కొత్త కండ్రిగ, చిట్టత్తూరు గ్రామ పరిసర ప్రాంతాలలో సాగులో ఉన్న పెసలు, నువ్వులు, వరి పంటలను పరిశీలించారు. సస్యరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.



వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కార్యక్రమంలో తిరుపతి సహాయ వ్యవసాయ సంచాలకులు మణి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, వీహెచ్ఏ అహంతి, రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాలుకు పూలే పురస్కారం



బాలసుబ్రహ్మణ్యం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలో పెన్నలపాడు ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు బాలసుబ్రహ్మణ్యం జ్యోతిరావు పూలే పురస్కారానికి ఎంపిక అయినట్లు పూలే టీచర్స్ ఫెడరేషన్ నిర్వాహకులు సమాచారమిచ్చారని బాలు తెలియజేశారు. విద్య, సాహిత్యం, కళ, సామాజిక సేవ తదితర రంగాల్లోఆయన చేస్తున్న కృషికి ఈ నెల 16న తిరుపతి లో దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రాంగణంలో ఈ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు పూలే టీచర్స్ ఫెడరేషన్ తెలియజేసింది.

నేడు సత్యవేడులో గడప గడపకు..

సత్యవేడు: మండల కేంద్రంలోని 1వ సచివాలయ పరిధిలో మంగళవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. తొలుత ఉదయం 9.30 గంటలకు సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశమవుతారు.

రాంబట్లపల్లెలో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): తొట్టంబేడు మండలం కాసారం సచివాలయ పరిధిలోని రాంబట్లపల్లె, దళితవాడ, గొట్టిపుడి, కుమ్మరిమిట్ట, గొట్టిపుడి దళితవాడలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి తెలిపారు.

జీతాలు ఇవ్వరూ!

●పారిశుధ్య కార్మికుల వినతి

బుచ్చినాయుడుకండ్రిగ: జీతాలు ఇవ్వాలని సోమవారం ఎంపీడీఓ త్రివిక్రమరావును పారిశుధ్య కార్మికులు కోరారు. వారు మాట్లాడుతూ మండలంలో 66 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నామని, కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని తమ కష్టాలను నివేదించారు. అధికారులు స్పందించి జీతాలు ఇవ్వాలని కోరారు.

మట్టి ట్రాక్టర్లు సీజ్



:పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్లు

సత్యవేడు: తెలుగుగంగ కాలువపై మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు, రెండు జేసీబీలను సీఐ శివకుమార్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి పోలీసులు సీజ్ చేశారు. వాటిని నిమిత్తం మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వరదయ్యపాళెం: మండలంలోని సాధనవారి పాళెం సమీపంలోని అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై ఎస్ఐ నాగార్జునరెడ్డి సిబ్బంది కలసి సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు పందెం రాయుళ్లైన టి. మురళి, మునీంద్రారెడ్డి, ఎం.శిల్పి, మునిరాజ, టి.శివకృష్ణ, మునిరామిరెడ్డి, జి.కామయ్యను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.5350 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

'స్పందన'..ప్చ్..!

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం 'స్పందన' నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినా మండల కేంద్రంలో దీని ఊసే లేదని ప్రజలు వాపోతున్నారు. తహసీల్దారు, ఎంపీడీఓ, పోలీసుస్టేషన్, వ్యవసాయ దికారి, ఐకేపీ, ఉపాధి కార్యాలయాలు, అలాగే గ్రామ సచివాలయాల్లో అధికారులు స్పందన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. రెగ్యులర్ తహసీల్దారు లేకపోవడంతో వినతులు స్వీకరించే వారే లేరని, ఇన్‌చార్జ్ తహసీల్దారు కోసం పడిగాపులు కాసి చివరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు.



తహసీల్దారుకు వినతి పత్రాలు ఇచ్చేందుకు ఎదురు చూస్తున్న ప్రజలు

ఉన్నతాధికారులైనా స్పందించి ఆయా కార్యాలయాల్లో తప్పనిసరిగా స్పందన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇంటిపన్ను చెల్లింపుల్లో 5 శాతం రాయితీ

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో ఇంటిపన్ను చెల్లించే లబ్ధిదారులకు 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 2024వ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు ఇంటిపన్ను చెల్లించే వారికే రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

ఎఫ్ఎస్‌టీపీ నిర్మాణానికి భూమిపూజ

సూళ్లూరుపేట: పట్టణంలోని మన్నారుపోలూరులో జగనన్న కాలనీ వద్ద సోమవారం సెప్టిక్ ట్యాంక్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ) నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి భూమిపూజ చేశారు. జగనన్న కాలనీకి సంబంధించి డ్రైనేజ్ వాటర్ శుద్ధి చేసేందుకు ఈ ప్లాంట్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా డ్రోన్ ప్రయోగాన్ని కూడా ప్రారంభించారు. ఈ డ్రోన్ కెమెరాలు సాయంతో ఎవరికైనా భూమి విషయంలో ఏదైనా అనుమానాలు, వివాదాలుంటే ఈ భూ సర్వే ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ డ్రోన్ కెమెరాను కూడా మన్నారుపోలూరు జగనన్న కాలనీ వద్ద ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కే రవికుమార్, కమిషనర్ నరేంద్రకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు విజయలక్ష్మి, మునిప్రసాద్, బీ మహేశ్వర్, జీ మునస్వామి, కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకులు ప్రసాద్, నాయకులు గోగుల తిరుపాల్, వెంకటసుబ్బయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

- నాగలాపురం మండల సమావేశంలో సభ్యుల డిమాండ్

పిచ్చాటూరు: నాగలాపురం ఇందిరానగర్, రాజీవ్ నగర్, వడ్డకుప్పం, వినోబానగర్ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని రైతు సంఘ మండల అధ్యక్షులు చిన్నదొరై డిమాండ్ చేశారు. సోమవారం నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చిన్నదొరై మాట్లాడుతూ, ఈ గ్రామాల్లో వచ్చే వారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో ఆ లోపు తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆయన కోరారు. కొంత మంది అధికారులు ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన ఆక్షేపించారు. సర్వసభ్య సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు, కుటుంబ సభ్యులు హాజరుకావడం నిబంధనలకు విరుద్ధమని ఎంపీడీఓ పద్మజ తెల్పి చెప్పారు. వచ్చే సమావేశంలో ప్రజాప్రతినిధి మాత్రమే సమావేశానికి రావాలని ఆమె స్పష్టం చేశారు. సింగిల్ విండో చైర్మన్ అవరంజిరాజు మాట్లాడుతూ, సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని కోరారు. పెండింగ్ ఉన్న జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు కిటికీలు, డోర్, తలుపులు వంటి వాటిని ప్రభుత్వమే సరఫరా చేస్తుందని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఏఈ హరిబాబు విజ్ఞప్తి చేశారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ ప్రగతి నివేదికలను నివేదించారు. సమావేశంలో తహసీల్దారు ప్రసన్నకుమార్, జెడ్పీటీసీ సభ్యులు సుమతి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నాగలాపురం మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పద్మజ

భక్తులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



లెఫ్టినెంట్ జనరల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న అంజూరు

శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్తులకు పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి కాలం ముగిసే వరకూ భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం లెఫ్టినెంట్ జనరల్ నాయర్ కె.జె.నందకుమార్, రాష్ట్ర ఆగ్రి కల్చరల్ వైస్ చైర్మన్ ఎంపీ ఎస్ నాగిరెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు సాంప్రదాయబద్ధంగా వారికి స్వాగతం పలికారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

దేవదాయశాఖ కమిషనర్‌కు ముక్కంటి ప్రసాదాలు శ్రీకాళహస్తి: రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణకు శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో సాగర్‌బాబు ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను విజయవాడలో కలిశారు. వేదపండితులతో ఆశీర్వచనం ఇప్పించి సన్మానించారు.

జామియా మసీదులో ఇఫ్తార్ విందు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని జామియా మసీదులో సోమవారం రాత్రి ముస్లింల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు చేపట్టిన వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ ఉపవాసాలు ఉన్న ముస్లింలకు ఎండు ఖర్జూరం, జీడిపప్పు, బాదం తదితర డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్లపాటి రాజేష్, హెల్త్ సూపర్ వైజర్ సాయిరామ్ కిషోర్, ముతవల్లి హాజీ రసూలసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన

వరదయ్యపాళెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోంది. నియోజకవర్గంలోని 7 మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ సందర్శిస్తున్నారు. 5 ప్రశ్నలతో వివరాలు సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. వరదయ్యపాళెం మండలంలో జేసీఎస్ కన్వీనర్ చిన్నా, పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బొప్పన తిలక్‌బాబుతో కలసి ఇందిరానగర్ సర్పంచ్ వీరభద్రం ఇంటింటికీ వెళ్లి గృహ యజమానుల అనుమతితో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

పిచ్చాటూరు: మండల కేంద్రమైన నాగలాపురం సచివాలయం–1, 2 పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి మండల సచివాలయ కన్వీనర్ ప్రతి ఇంటికి వెళ్లి మొబైల్ ఫోన్లకు, ఇంటి తలుపులకు జగనన్న స్టిక్కర్లు అంటించారు. సంక్షేమ పథకాలు వివరించారు. సర్వేలో సూచించిన మొబైల్ నంబరుకు మిస్డ్ కాల్ చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు: మండలంలోని ఎండీ పుత్తూరు, గోవిందవరం, ఎస్టీ గ్రామాల్లో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహనప్రియ, వైఎస్సార్ సీపీ నాయకులు రామయ్య ఆచారి, వెంకటాచల నాయుడు, మహేష్ నాయుడు, మునికృష్ణయ్య, మునిరత్నం నాయుడు, గృహ సారథులు పాల్గొన్నారు.

చెర్లోపల్లెలో..

శ్రీకాళహస్తి రూరల్: ప్రజల నుంచి వచ్చిన నినాదమే 'మా నమ్మకం నువ్వే జగన్' అని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెర్లోపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఉన్న ఐదు ప్రశ్నలకు ప్రజాభిప్రాయాలను సేకరించారు. ప్రజలు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ పుష్పాంజలి, సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వర్లునాయుడు, మధుమోహన్‌రెడ్డి, గోపినాథ్, అంకయ్య, మునిరాజ, మునిశేఖర్‌రెడ్డి, పాల సొసైటీ డైరెక్టర్ మునిగాల మధుసూదనరావు, నాగభూషణ్ యాదవ్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని పట్టణంలోని 29వ వార్డులో నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేస్తున్న పలు అభివృద్ధి పనులను వివరించారు. సర్వే చేశారు. అనంతరం ఆయా మహిళతో ఇంటికి స్టిక్కర్లు అంటించారు. సెల్‌ఫోన్ల నుంచి మిస్డ్‌కాల్ చేయించారు.

మాకు పథకాలన్నీ అందుతున్నాయ్

రేణిగుంట: 'మాకు జగనన్న పాలనలో సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయి... ఆయన పాలనను స్వాగతిస్తున్నాం.. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలి... సంక్షేమ పథకాలు కొనసాగాలి..' అంటూ లబ్ధిదారులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. రేణిగుంట మండలం తారకరామానగర్ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్)ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు కృష్ణమూర్తి, వెంకటయ్య, రాజేంద్రనాయుడ్ తదితరులు పాల్గొన్నారు.

మా ఇంటి వెలుగు జగనన్న

నారాయణవనం: సంక్షేమ పథకాలతో తమ గృహాల్లో జగనన్న వెలుగును నింపారని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రెండో సచివాలయ పరిధిలోని ఇందిరానగర్‌లో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ ప్రజా సర్వే నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గురుస్వామి, శంకరయ్య, బాబు, పరశురాం, రమేష్,గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే ఓటు వేయడమే కాకుండా కుటుంబ సభ్యులతో, ఇరుగు పొరుగు వారితోనూ వేయిస్తామని పేర్కొన్నారు.



వరదయ్యపాళెం : ఇందిరానగర్‌లో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు



నాగలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి, వలంటీర్లు



గోవిందవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు, గృహ సారథులు



నారాయణవనం : జగనన్నకు మద్దతు తెలుపుతూ కరపత్రాలను ప్రదర్శిస్తున్న ప్రజలు



శ్రీకాళహస్తి రూరల్ మండలం చెర్లోపల్లెలో..



రేణిగుంట : తారక రామానగర్‌లో..

కరాటే పోటీల్లో సత్తా చాటిన సత్యవేడు విద్యార్థులు

సత్యవేడు: గోవాలో జరిగిన మొదవ ఏషియన్ అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ ఎన్ పోటీలో సత్యవేడు విద్యార్థులు సత్తా చాటి చాంపియన్లుగా నిలిచారు. 10 బంగారు, 6 రజత పతకాలను గెలుపొంది ప్రముఖ సినీనటుడు సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. రాజగోపాలపురానికి చెందిన 12–14 సంవత్సరాలలోపు విద్యార్థులు మోక్షిత, తనుయా, గీతిక, మనస్వి, దీక్షి, కౌశిక్, వర్మ, హేమసుందరం, సి.గీతిక కటా, కుమితే విభాగాలలో విజయకేతనం ఎగురవేశారు. కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తమ విద్యార్థులను అభినందించినట్లు కరాటే మాస్టర్ కన్నయ్య తెలిపారు.



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

కెనరా బ్యాంక్ Canara Bank Together we can

సత్యవేడు శాఖ, సత్యవేడు, చిత్తూరు జిల్లా. ఫోన్:8333839217

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన రుణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపినను బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. 20.04.2023 వ తేది లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో తేది: 21.04.2023 సా.4.00 గంటలకు లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు.

క్ర. సం.	ఖాతానెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బకాయి మొత్తం రూ.లలో	బంగారు బరువు గ్రాములలో
1	180066319361	పి.ఆర్. వీరాచారి, తండ్రి పి.ఆర్.రంగాచారి డి.నెం.1-440, బి.సి. కాలనీ, సత్యవేడు	1,26,916.81	20.70
2	31898390029109	శ్రీ ఎస్.సుబ్రమణి, తండ్రి లేట్ సుబ్బన్, .నెం.7-525, పెత హరిజనవాడ, మదనంబేడు, సత్యవేడు మం.	1,89,364.65	22.30

సత్యవేడు, తేది: 10.04.2023 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు

కెనరా బ్యాంక్ Canara Bank Together we can

పెద్దకన్నలి శాఖ, సెల్:9880875033

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన రుణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపినను బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. 20.04.2023 వ తేది లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో తేది: 21.04.2023 సా.4.00 గంటలకు లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు.

క్ర. సం.	ఖాతానెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బకాయి మొత్తం రూ.లలో	బంగారు బరువు గ్రాములలో
1	180110926221	శ్రీమతి పిన్నకట్టెల, తండ్రి పిన్నకట్టెల పాపయ్య, వెంకటయ్య	2,51,619.00	76.100
2	32488810001906	[illegible]	1,94,059.66	---

పెద్దకన్నలి, తేది:10.04.2023 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు